




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
డిసెంబరు 5, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు

# సర్వం సిద్ధం

ప్రపంచ దృష్టి హైదరాబాద్‌పై.. నేడు ప్రారంభం గ్లోబల్ సమ్మిట్

3 ట్రిలియన్ లక్ష్యానికి తొలి అడుగు ఈ గ్లోబల్ గ్యాదరింగ్

అంతర్జాతీయవేదికకు సర్వం సిద్ధం – ఇవాళ నుంచే ప్రపంచ సంబురం




హైదరాబాద్: దేశ స్వాతంత్ర్యానికి వందేళ్ల మైలురాయి అయిన 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న మహత్తర లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025'కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. హైదరాబాద్ శివారులోని భారత్ ఫ్యూచర్ సిటీలో సోమవారం, మంగళవారం రెండు రోజుల పాటు జరిగే ఈ అంతర్జాతీయ సదస్సు కోసం రూపొందించిన ప్రత్యేక ప్రాంగణం సృజనాత్మకత, ఆధునిక డిజిటల్ సాంకేతికత మేళవింపుతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దబడింది. దేశ–విదేశాల నుంచి దాదాపు 2 వేల మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. సదస్సును సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కలిసి ప్రారంభించనున్నారు. ఈసారి సదస్సుకు


(మిగతా 2వ పేజీలో)


## మెస్సీతో రేవంత్ రెడ్డి టీం

## ఫుట్‌బాల్ మ్యాచ్... ఏర్పాట్లపై మంత్రుల సమీక్ష



**డిసెంబర్ 13న రేవంత్ రెడ్డి టీంతో లియోనెల్ మెస్సీ మ్యాచ్**

**ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష**

**మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత.. అభిమానులకు ప్రత్యేక సూచనలు**

**'తెలంగాణ రైజింగ్' గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా మెస్సీని నియమించే అవకాశం**

ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని జట్ల మధ్య జరగనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్ ఏర్పాట్లపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి డి. శ్రీధర్ బాబు ఆదివారం సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 13న జరగనున్న ఈ మ్యాచ్ కోసం చేస్తున్న సన్నాహాలను తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తదితర ఉన్నతాధికారులు మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, వేలాది మంది అభిమానులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, భద్రత, సౌకర్యం దృష్ట్యా అందరూ ముందుగానే వచ్చి తమ సీట్లలో కూర్చోవాలని సూచించారు. మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామని, ఆయనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు,


(మిగతా 2వ పేజీలో)




## రెండేళ్లలో కాంగ్రెస్

# ఏం చేసిందని సంబరాలు

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం

బీఆర్ఎస్ 10ఏళ్లలో ఏం చేసిందో కాంగ్రెస్ రెండేళ్లలో అదే చేసింది

అవినీతి, ఎమ్మెల్యేల ఫిరాయింపుల్లో కాంగ్రెస్ ముందుందని ఆరోపణ

6 గ్యారంటీలు, 420 సబ్‌గ్యారంటీల అమలు ఎక్కడని ప్రశ్న

కాంగ్రెస్ పాలన కూడా బీఆర్ఎస్ పాలన తరహాలోనే ఉందని వ్యాఖ్య

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల్లో ఏం సాధించిందో స్పష్టంగా చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. నల్లగొండ బీజేపీ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడిన ఆయన, "ప్రజా పాలన విజయోత్సవాలు ఎందుకు?


(మిగతా 2వ పేజీలో)


## డిసెంబర్ 9ను 'విజయ్ దివస్'

# ఘనంగా జరపాలి: కేటీఆర్

**తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి కీలక రోజు డిసెంబర్ 9**

**ప్రతి నియోజకవర్గ కేంద్రంలోనే కార్యక్రమాలు నిర్వహించాలి**

**60 ఏళ్ల తెలంగాణ ఆశలకు రూపం వచ్చిన రోజు ఇదే: కేటీఆర్**



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర నిర్మాణ యాత్రలో అత్యంత కీలకమైన రోజైన డిసెంబర్ 9ను 'విజయ్ దివస్'గా అత్యంత ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ సీనియర్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన ఈ సూచనలు చేశారు. కేసీఆర్ చేపట్టిన 11 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రోజు డిసెంబర్ 9 అని కేటీఆర్ గుర్తుచేశారు. నవంబర్ 29న నిర్వహించిన 'దీక్షా దివస్'ను ఎంత విజయవంతంగా జరిపారో, అదే ఉత్సాహంతో డిసెంబర్ 9న 'విజయ్ దివస్'ను పండుగలా నిర్వహించాలని సూచించారు. 60 ఏళ్ల తెలంగాణ ఆకాంక్షకు కేసీఆర్ దీక్ష రూపు ఇచ్చిందని, ఆ ఘట్టాన్ని తరం తరాలకు గుర్తుండేలా చేసుకోవాల్సిన అవసరం ఉందని


(మిగతా 2వ పేజీలో)





# తాజ్ పూర్ గ్రామానికి అతను ఒక నమ్మకం.. ర్యాకల అంటే గ్రామానికి ఒక ధైర్యం!

### గ్రామ మౌలిక వసతుల కల్పనలో నిత్య కృషివలుడు....

### గ్రామ ప్రజలకు ఆపద వస్తే ముందు నిలబడే నాయకుడు

### అతనంటే గ్రామానికి ఒక బలం..!

### అతని వెంట ఉంటుంది ఆర్ ఎస్ కె బలగం!



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి ర్యాకల శ్రీనివాస్ కుటుంబం అంటే ఒక నమ్మకం.! ఒక భరోసా.! గ్రామ ప్రజలకు ఆపద వచ్చిన అవసరం వచ్చిన నేనున్నానంటూ ముందు నిలబడే నాయకుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, తన ధ్యాస, తన ఊహ సేవ భావం. గ్రామ ప్రజలు అంటే అతనికి ప్రాణం.. గ్రామ మౌలిక వసతుల కల్పనలో నిత్య కృషివలుడు... చదువుకునే నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువుల కల్పనకు అతను ఒక ధైర్యం, కుల మతాలకతీతంగా ఆర్ ఎస్ కె ఫౌండేషన్ నుంచి అనేక సేవలు, నిరుపేద కుటుంబంలో మరణిస్తే వారికి అండగా ఆర్థిక సహాయం, నిరుపేదలు అనారోగ్యంతో బాధపడిన వారికి ఆర్థిక భరోసా.! మైనార్టీలకు రంజాన్ పండుగ వస్తే వారికి రంజాన్ తోఫా తో సహాయం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటు, స్టడీ మెటీరియల్స్ అందజేత, పరీక్షా సమయంలో విద్యార్థి విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించి, పై చదువులకు వెళ్లే విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ, ఆధ్యాత్మిక మార్గంలో ఆలయాల అభివృద్ధి, ఐమాక్స్ లైట్ల ఏర్పాటు, మసీదుల మరమ్మతులకు కృషి.! వృద్ధులకు కంటి వెలుగు కార్యక్రమం, చేతి కర్రలు పంపిణీ చేపట్టి వృద్ధుల కండ్లల్లో ఆనందాన్ని నింపిన నాయకుడు.. గ్రామంలోని ప్రతి ఒక్కరు పత్రికా జ్ఞానం పొందాలని ప్రతి ఇంటింటికి వార్తాపత్రిక ల ను అందిస్తున్న ఘనత అతనిది, తాజ్ పూర్ గ్రామానికి ఆపద వచ్చిన అన్ని తానై నిలబడే వ్యక్తిత్వం.! పండుగలు వచ్చిన ముందుండి నడిపే నాయకత్వం, గ్రామ ఆడపడుచులకు ముగ్గుల పోటీలు నిర్వహించి చీరలను బహుమతులుగా అందించిన ఘనత అనాయకుడిది, గ్రామ పరిశుభ్రతకై గ్రామంలోని ఇంటింటికి తడి చెత్త పొడి చెత్త డబ్బాలను అందించిన ఘనత, గ్రామ ఆలయాల భద్రతకై గ్రామ రక్షణకై సీసీ కెమెరాల ఏర్పాటు,

**కొసమెరుపు:** అధికారంలో లేనప్పుడే గ్రామానికి ఇంత చేస్తున్న నాయకుడికి ...ఒక్కసారి అధికారం ఇచ్చి చూస్తే.. గ్రామ అభివృద్ధి ఎక్కడికో వెళ్తుంది. జిల్లాకే ఆదర్శ గ్రామంగా నిలుస్తుంది...

**- వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్**

# గ్రామ సర్పంచ్ గా ఉప్పల విజయలక్ష్మి గెలిపిద్దాం

### గ్రామంలోని ప్రతి ఇంటికి

### ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిద్దాం.!

### అధికార పార్టీ అభ్యర్థికి ఓటు వేద్దాం.. గ్రామ అభివృద్ధికి బాట వేద్దాం

### కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కడి చంద్రారెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ గా అధికార పార్టీ అభ్యర్థికి ఓటు వేసి మన గ్రామ అభివృద్ధికి బాట వేయాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కడి చంద్రారెడ్డి అన్నారు. అధికార పార్టీ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి – లింగస్వామిని గెలిపించుకొని గ్రామంలోని ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకొస్తామని తెలిపారు, గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు, తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న వాగ్దానాన్ని మన గ్రామంలో కూడా మహిళలు కోటీశ్వరులు కావడం ఖాయమని తెలిపారు, గ్రామపంచాయతీ ఎన్నికల హామీలను అమలు చేయడం ద్వారా ప్రజలకు జవాబుదారీగా ఉండటం, ప్రజలకు చేరువలో ఉండడం,

**పారదర్శకత & సమర్థత:** అవినీతి రహిత, సమర్థవంతమైన పాలన అందించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు, ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి వారు బలపరిచిన అభ్యర్థిని గ్రామ సర్పంచ్ గెలిపించాలని తెలిపారు



### ఆశీర్వదించండి సృజనాత్మకతతో గ్రామాన్ని పురోగతి పథంలో నడిపిస్తా!

### గ్రామ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది

### వారి భాగ్యస్వామ్యంతో గ్రామ అభివృద్ధి సాధిస్తా !

### నా గెలుపుకై యువత ముందుకు రావాలి

### ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపూర్ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి – లింగస్వామి మాట్లాడుతూ గ్రామంలో జీవన ప్రమాణాలను మెరుగుపరిచి, ప్రజల భాగస్వామ్యంతో వ్యవసాయం, సాగునీరు గ్రామ మౌలిక సదుపాయాలు రోడ్లు,నీరు, విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలకు కృషి చేస్తా అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రభుత్వ సంక్షేమాలు ప్రతి ఇంటికి అందిస్తానని, ఆరోగ్య కేంద్రాలలో వసతులు పెంచి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంచుతానని, గ్రామంలోని గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తానన్నారు, పారిశుద్ధ్యం పనులు మెరుగుపరిచి గ్రామాలో ఆరోగ్యకర గా తీర్చిదిద్దుతా అన్నారు. యువతకు క్రీడా స్థలాలను అందించి యువత క్రీడల్లో పాల్గొనేలా కృషి చేస్తా అన్నారు.

# తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం




44 దేశాల నుంచి 154 మంది విదేశీ ప్రతినిధులు వస్తున్నారు. అమెరికా నుంచి మాత్రమే 46 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొనడం విశేషం. ఫార్చ్యూన్%–%500 కంపెనీల ప్రతినిధులు, కేంద్ర%–%రాష్ట్ర ప్రభుత్వాల్లోని పలువురు మంత్రులు, ముఖ్యమంత్రులు కూడా హాజరవుతారని సమాచారం. రెండు రోజుల్లో మొత్తం 27 కీలక అంశాలపై చర్చాగోష్టులు నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. రెండో రోజు 'తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ 2047'ను అధికారికంగా ఆవిష్కరిస్తారు. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలు, పెట్టుబడుల అవకాశాలు, భవిష్యత్తు ఫ్యూచర్ సిటీ అభివృద్ధి దిశలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరిస్తారు. భారత్ ఫ్యూచర్ సిటీలో 80 ఎకరాల విస్తీర్ణాన్ని 8 జోన్లు, 33 క్లస్టర్లుగా విభజించి సదస్సు ప్రాంగణాన్ని రూపొందించారు. 14 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో రెండు ప్రధాన సమావేశ మందిరాలు, ఆరు ప్రత్యేక హాల్స్‌ను సిద్ధం చేశారు. ప్రధాన సభలో 2,500 మంది, సెషన్ హాల్స్‌లో 200 మంది పాల్గొనే అవకాశం ఉంది. ఏర్పాటు పనులను మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రత్యక్షంగా పరిశీలించి సూచనలు చేశారు. ఎర్పాట్లన్నీ సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో తెలుసుకునేందుకు నిర్వహించిన 'డ్రై రన్' విజయవంతంగా పూర్తయింది. విద్యుత్, నీరు, ఇంటర్నెట్, కమ్యూనికేషన్, 3%ణ–రాజణ% ప్రొజెక్షన్, లైటింగ్, సౌండ్ వంటి అన్ని సదుపాయాలను విభాగాలు పరీక్షించాయి. మూడు హెలీప్యాడ్లు, రాకపోకల దారులు, సైన్ బోర్డులను సక్రమంగా ఏర్పాటు చేశారు. సదస్సు భద్రతను అత్యంత కట్టుదిట్టంగా చేపట్టారు. మొత్తం ప్రాంగణమంతా 1,000 సీసీ కెమెరాలతో పర్యవేక్షణ జరుగుతుంది. ప్రధాన వేదిక చుట్టూ వెయ్యి మంది పోలీసులతో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. షంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకు ట్రాఫిక్ నియంత్రణ కోసం 1,500 మంది పోలీసులు మోహరించారు. ప్రతినిధులకు అందించబోయే 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముద్రించారు. 50 మీటర్ల స్వాగత ద్వారం, 3%ణ% టన్నెల్, 85 మీటర్ల ఎల్ఈడీ తెర అతిథులను ఆకట్టుకునేలా ఏర్పాటు చేశారు. విద్యుత్ సరఫరా లోపం లేకుండా బహుళ కేవీఏ పవర్ బ్యాకప్‌లు సిద్ధంగా ఉంచారు. సదస్సు ప్రాంగణంలో తెలంగాణ ఆర్థిక ప్రగతి, సంస్కృతి, సంప్రదాయాలను ఎల్ఈడీ తెరలపై ప్రదర్శిస్తున్నారు. ప్రతినిధుల కోసం ప్రత్యేక ఫోటో సెషన్ జోన్‌ను ఏర్పాటు చేశారు. అతిథులకు 10 %+ఎజూం% వేగంతో ఉచిత వైఫై సదుపాయం అందుబాటులో ఉంటుంది. అత్యవసర వైద్య సేవలకు 10 పడకల ఆసుపత్రి, 108 అంబులెన్సులు సిద్ధంగా ఉన్నాయి. అగ్ని ప్రమాదాల నివారణకు అన్ని వైపులా ఫైర్ ఇంజిన్లను మోహరించారు. ఫ్యూచర్ సిటీ, శంషాబాద్%–%ఔటర్ రింగ్ ప్రాంతాల్లో రానున్న సంవత్సరాల్లో అభివృద్ధి చెందబోయే ప్రాజెక్టులు, భవిష్యత్ జీవన ప్రమాణాల గురించి వివరిస్తూ ప్రాంగణాన్ని డిజిటల్ స్క్రీన్లతో నింపారు. అతిథులు తెలంగాణ సందర్శనను చిరస్మరణీయంగా గుర్తుంచుకునేలా ప్రత్యేక సావనీర్లను సిద్ధం చేశారు. వీటిలో పోచంపల్లి ఇక్కత్ శాలువాలు, చేర్యాల కళాకృతులు, హైదరాబాదీ అత్తరు, ముత్యాల నగలు ఉన్నాయి. అలాగే తెలంగాణ సంప్రదాయ వంటకాలు ౧ ఇప్ప పువ్వు లడ్డు, సకినాలు, చెక్కలు, నువ్వులుండలు వంటి ప్రత్యేక స్వీట్ల బహుమతి బాక్స్‌ను ఇస్తున్నారు. సమ్మిట్‌లో సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి సంగీత కచేరి, కొమ్ము కోయ, గుస్సాడీ, ఒగ్గు డొల్లు, పేరిణి నాట్యం, బోనాల వంటి తెలంగాణ సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయి. దౌత్య బృందాల కోసం బుద్ధవనం పర్యటనను పర్యాటక శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. రెండు రోజుల పాటు హైదరాబాదీ బిర్యానీతో పాటు తెలంగాణ వంటకాల విందు కూడా ప్రతినిధులకు ఏర్పాటు చేశారు.

# డిసెంబర్ 9ను 'విజయ్ దివస్' ఘనంగా జరపాలి: కేటీఆర్

వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల బిజీ నేపథ్యంలో గ్రామాల వరకూ కాకుండా, కేవలం నియోజకవర్గ కేంద్రాల్లోనే కార్యక్రమాలను నిర్వహించాలని స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేసి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేయాలని, పార్టీ కార్యాలయాలు లేదా ప్రధాన కూడళ్లలో పింక్ బెలూన్లను ఎగరేసి విజయోత్సవ వాతావరణం సృష్టించాలని తెలిపారు. కేసీఆర్ దీక్ష విజయవంతమైన నిమ్స్ ఆసుపత్రిలో, అలాగే గాంధీ ఆసుపత్రిలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమాలు జరుగుతాయని కేటీఆర్ చెప్పారు. నగర పార్టీ నాయకులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన సూచించారు.

# చీఫ్ జస్టిస్ కొడుక్కి.. కూలీ కొడుక్కి ఒకే న్యాయమా?: మాజీ సీజేఐ గవాయ్

**ఎస్సీ, ఎస్టీలకు క్రీమీలేయర్ వర్తింపజేయాలన్న మాజీ సీజేఐ గవాయ్**

**తన తీర్పుపై సొంత వర్గం నుంచే విమర్శలు ఎదుర్కొన్నానని వెల్లడి**

**సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జి పదవులకు రిజర్వేషన్లు ఉండవని స్పష్టీకరణ**

**రిజర్వేషన్ ఫలాలు నిజమైన అర్హులకే చేరాలన్నదే తన ఉద్దేశమని వ్యాఖ్య**

**అదే అంబేద్కర్ అసలైన ఆశయమని అభిప్రాయం**



షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలకు (ఎస్టీ) కూడా క్రీమీలేయర్ విధానాన్ని వర్తింపజేయాలని తాను ఇచ్చిన తీర్పుపై సొంత వర్గం నుంచే తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నానని భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ వెల్లడించారు. రిజర్వేషన్ల ఫలాలు నిజంగా వెనుకబడిన వర్గాలకే చేరాలన్నదే తన ఉద్దేశమని, ఈ విషయంలో తన వైఖరిని ఆయన గట్టిగా సమర్థించుకున్నారు. "భారత ప్రధాన న్యాయమూర్తి కుమారుడికి, గ్రామ పంచాయతీ పాఠశాలలో చదివిన ఒక కూలీ కుమారుడికి ఒకే రకమైన కొలమానం వర్తింపజేయడం రాజ్యాంగం చెప్పిన సమానత్వం ఎలా అవుతుంది?" అని ఆయన ప్రశ్నించారు. రిజర్వేషన్ ప్రయోజనాలు పొంది సుప్రీంకోర్టు జడ్జి అయ్యాక, ఇప్పుడు ఇతరులకు ఆ ఫలాలు అందకుండా చేస్తున్నానని తనపై ఆరోపణలు చేశారని గవాయ్ గుర్తు చేసుకున్నారు. అయితే, ఈ విమర్శలు రాజ్యాంగ నిబంధనలపై అవగాహన లేమితో చేస్తున్నారని ఆయన అన్నారు. "సుప్రీంకోర్టు, హైకోర్టు వంటి రాజ్యాంగ పదవులకు రిజర్వేషన్లు ఉండవన్న ప్రాథమిక విషయం కూడా విమర్శించే వారికి తెలియదు. ఈ పదవులకు ఇతరులతో పోటీపడి మాత్రమే ఎంపిక కావాలి" అని ఆయన స్పష్టం చేశారు. 2024 ఆగస్టులో జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం.. ఎస్సీ, ఎస్టీలలో క్రీమీలేయర్‌ను గుర్తించి వారిని రిజర్వేషన్ల పరిధి నుంచి మినహాయించాలని చారిత్రక తీర్పు ఇచ్చింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే ఈ తీర్పు ఉందని, వెనుకబడిన వారికి చేయూతనిచ్చి ముందుకు నడిపించాలన్నదే ఆయన ఉద్దేశం కానీ, ఆ చేయూతను ఎప్పటికీ వదలకూడదని కాదని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో, మధ్యవర్తిత్వం కేవలం ఉన్నత వర్గాలకే పరిమితం కాకుండా, సామాన్యులకు స్థానిక భాషల్లో అందుబాటులోకి రావాలని పిలుపునిచ్చారు.

# మెస్సీతో రేవంత్ రెడ్డి టీం ఫుట్‌బాల్ మ్యాచ్... ఏర్పాట్లపై మంత్రుల సమీక్ష

ఇతర వీఐపీల రాకపోకల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు భద్రతా ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. 'తెలంగాణ రైజింగ్' వేడుకల్లో భాగంగా ఈ మ్యాచ్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడానికి మెస్సీ స్వయంగా ఆసక్తి చూపారని భట్టి పేర్కొన్నారు. ఈ మ్యాచ్‌తో పాటు 'తెలంగాణ రైజింగ్' కార్యక్రమానికి మెస్సీని గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. క్రీడలు, పర్యాటకం, పెట్టుబడుల ద్వారా రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు. ఈ మ్యాచ్ కేవలం స్నేహపూర్వకమైనదే కాదని, ఒక సామాజిక లక్ష్యం కోసం మెస్సీ ఇక్కడికి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'రేవంత్ రెడ్డి 9 వర్సెస్ లియోనెల్ మెస్సీ 10' పేరుతో జరిగే ఈ మ్యాచ్‌లో సీఎం జెర్సీ నంబర్ 9 ధరించనుండగా, మెస్సీ తన ఫేమస్ జెర్సీ నంబర్ 10తో బరిలోకి దిగనున్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన కొంతమంది విద్యార్థులకు సీఎం జట్టులో ఆడే అవకాశం కల్పించనున్నారు.

# 800 అడుగుల లోయలో పడిన కారు.. ఆరుగురి దుర్మరణం

### మహారాష్ట్రలోని నాసిక్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృతి

### దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి

మహారాష్ట్రలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. నాసిక్ జిల్లాలోని ప్రసిద్ధ సప్తశృంగి మాత ఆలయానికి వెళ్తుండగా వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి 800 అడుగుల లోతైన లోయలో పడిపోయింది. ఈ విషాద ఘటన ఆదివారం చోటుచేసుకుంది. పటేల్ కుటుంబ సభ్యులు ఆలయ దర్శనానికి కారులో బయల్దేరారు. భవారీ జలపాతం సమీపంలోని ఘాట్ రోడ్డులో ఓ వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోయినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ మార్గంలో రహదారి చాలా ఇరుకుగా, ప్రమాదకరమైన మలుపులతో ఉంటుంది. అదుపుతప్పిన కారు రోడ్డు అంచు నుంచి లోయలోకి దూసుకెళ్లడంతో అందులో ఉన్నవారంతా అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను కీర్తి పటేల్ (50), రసిలా పటేల్ (50), విఠల్ పటేల్ (65), లతా పటేల్ (60), పచన్ పటేల్ (60), మణిబెన్ పటేల్ (60)గా పోలీసులు గుర్తించారు. వీరంతా దగ్గరి బంధువులు. ఈ దుర్ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, విపత్తు నిర్వహణ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అయితే, లోయ చాలా లోతుగా ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. మరోవైపు, రహదారి నిర్వహణ లోపం, భద్రతా చర్యలు లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ అసమర్థత కారణంగానే బాలుడిపై వీధి కుక్కల దాడి

### బిఆర్ఎస్ నాయకుడు రఘు వీర్ రెడ్డి ఆరోపణ

### బాలుడు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన జక్కిడి రఘువీర్ రెడ్డి



ఎల్బీనగర్, 7 డిసెంబర్మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శివగంగా కాలనీలో ఇటీవల ఒక మూగ బాలుడిపై వీధి కుక్కలు చేసిన తీవ్రమైన దాడి విషయమై బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి అట్టి కాలనీలో పర్యటించి సంఘటనా స్థలాన్ని పరిశీలించి, అక్కడి నుండి కాలనీ పెద్దలతో కలిసి నీలోఫర్ ఆసుపత్రికి వెళ్లి బాలుడిని పరామర్శించారు.సంఘటన విషయం తెలిసి చింతించానని, గత వారం రోజులుగా తాను వైరల్ ఫీవర్ తో ఇబ్బంది పడుతున్నందున వెంటనే రాలేక పోయానని బాలుడి కుటుంబ సభ్యులకు తెలిపి డాక్టర్ తో బాలుడి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని బాలుడి తల్లితండ్రులకు జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రస్తుత అవసరాలకు వారికి ఆర్థిక సహాయం అందించారు.సంఘటన జరిగిన శివగంగ కాలనీలో చెత్త సేకరణ సరిగ్గా జరగట్లేదని కాలనీ వాసులు ఎన్ని విన్నపాలు చేసినా అవి పట్టించు కోకుండా కార్పొరేటర్ మొద్దు నిద్రపోయి ఎటు వంటి చర్యలు తీసుకోకుండా ఉన్నాడని అట్టి చెత్త రోడ్ల మీదకు చేరడంతో వీధి కుక్కలు అన్నీ వాటి దెగ్గర చేరి అటుగా వెళుతున్న ఆ బాలుడిపై దాడి చేశాయని దీనికి కార్పొరేటర్ అసమర్ధతేనని కారణమై రఘువీర్ రెడ్డి ఆరోపించారు. ఆ బాలుడికి ఏం జరిగినా దాని పూర్తి బాధ్యత కార్పొరేటర్ తీసుకోవాలని అన్నారు.ఇదే కార్పొరేటర్ చెత్తను రోడ్లపై వేయకుండా ఉండేలా చర్యలు తీసుకున్నా వేసిన చెత్తను వెంటనే తీసేసే ప్రయత్నం చేసినా కాలనీలో ఉన్న వీధి కుక్కలను తరలించే ప్రయత్నం చేసినా ఈ దుర్ఘటన జరగడానికి ఆస్కారమే ఉండేది కాదని ఆయన అన్నారు.డివిజన్ పరిధిలోని ప్రతీ కాలనీలో కనీసం వారానికి రెండు సార్లు ఐనా చెత్త సేకరణ జరిగే విధంగా చర్యలు తీసుకోకపోతే అసలు కార్పొరేటర్ ఉన్నట్లా లేనట్లా... అని ప్రశ్నించారు. 15 రోజులకు ఒకసారి కూడా చెత్త సేకరణ జరగట్లేదని, కాలనీ వాసులు తెలపడం కార్పొరేటర్ చేతకాని తనానికి నిదర్శనం అని, చిన్న చిన్న పనులు కూడా చేయలేక పోతే కార్పొరేటర్ ఎందుకు ఉన్నట్లు అని ధ్వజమెత్తారు. అన్నీ తానే చేస్తున్నానని చెప్పుకుంటూ తిరిగే కార్పొరేటర్ చేయాల్సిన పనులు చేయకుండా అక్రమాలకు అండగా నిలుస్తూ అభివృద్ధిని, కర్తవ్యాలను గాలికి వదిలేసి డివిజన్ ప్రజలను ఇలా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని రఘువీర్ రెడ్డి మండిపడ్డారు.అక్రమ నిర్మాణాన్ని కాపాడడానికి పెట్టిన శ్రద్ధ కొంచెం అయినా ప్రజా సమస్యల పరిష్కారాల మీద పెట్టి ఉంటే మన్సూరాబాద్ ఎప్పుడో మరింత అభివృద్ధి చెందేదని మరింత అభివృద్ధి చెందేదనిఅన్నారు.ఈ కార్యక్రమంలో శివగంగా కాలనీ అధ్యక్షులు తొంట బాబు, గిరి శ్రీనివాస్ గౌడ్, దిగ్విజ రెడ్డి, మిర్యాల రమేష్, జానకి రామయ్య, కాలనీ నివాసులు, అనిల్ కుమార్, వీరన్నగుట్ట కాలనీ అధ్యక్షులు నర్సింహా యాదవ్, కేకేఎల్ గౌడ్, ఎల్ల స్వామి, శ్రీకాంత్, హరి గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వామపక్ష పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం





మిర్యాలగూడ డిసెంబర్ 7:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలో సిపిఐ సిపిఎం పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి బ్యాట్ గుర్తుకే అమూల్యమైన ఓటు వేయాలని యాద్గారుపల్లి గ్రామంలో ఆదివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యాద్గారుపల్లి గ్రామంలో హరిజనవాడలో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేయించినారని వైఎస్.రాజశేఖర్రెడ్డి హయాంలో 5 ఎకరాల స్థలంలో 150 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చినారని వారన్నారు. ఇప్పుడు 80 ఇందిరమ్మ ఇండ్లు గ్రామానికి వచ్చాయని రేషన్ కార్డులు వచ్చినాయని సన్న బియ్యం వస్తున్నాయన్నారు. సిపిఐ, సిపిఎంలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి బ్యాట్ గుర్తు మిత్రపక్షాల అభ్యర్థులు 12 వార్డులలో 12 మంది అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో అప్పనబోయిన వెంకటయ్య, కన్నేకంటి రామకృష్ణ, వస్కుల గోపి, ముదుసు పుల్లయ్య, బంటు రామస్వామి, బంటు రామచంద్రు, కొండేటి సోమరాజు, దేవరకొండ చంద్రమౌళి, ఎడ్ల సురేష వస్కుల సురేష్, లింగంపల్లి నరసింహ, వి.పరమేష్, రాములు, జనార్ధన్, సైదులు, సైదమ్మ, నాగమణి, ఎల్లమ్మ, పున్నమ్మ, రేణుక, భద్రమ్మ, మరియమ్మ పాల్గొన్నారు

# సంస్థాన్ మండల కేంద్రంలో కన్నుల పండువగా అయ్యప్ప మహా పడిపూజ

### హాజరైన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. పడిపూజ మహోత్సవంలో పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాల ధారణ స్వాములు స్వామియే.. శరణం శరణం అయ్యప్ప శరణం అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మండల పరిధిలోని శ్రీ రామలింగేశ్వర దేవాలయం ప్రాంగణం మారుమ్రోగింది. గ్రామానికి చెందిన ప్రజలు, ప్రముఖ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొని అయ్యప్ప నామ స్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు.అయ్యప్ప స్వాములు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అయ్యప్ప స్వామిని కీర్తిస్తూ మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. 18 పడి మెట్లకు పూజలు చేశారు. అనంతరం, స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# భావితరాలకు నిదర్శనంగా లింగంపల్లి

# గ్రామాన్ని తీర్చిదిద్దుతా - సర్పంచ్ అభ్యర్థి శోభ పరమేశ్వర్



నవాబ్ పెట్ డిసెంబర్ 07 వార్త మిర్రర్ :- లింగంపల్లి స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో లింగంపల్లి గ్రామ సర్పంచ్ పదవికి శోభ అభ్యర్థి పోటీ చేస్తున్నారు గ్రామ అభివృద్ధిని కేంద్రంగా చేసుకుని సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేశామని వెల్లడించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటు వీధి దీపాల బలోపేతం ప్రభుత్వ సేవల సమర్థ నిర్వహణ సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా పర్యవేక్షణకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా ఆడపిల్లల పెళ్లి కానుక గా చేయూత అలాగే మరణించిన వారి కుటుంబాలకు తన వంతుగా రూ.5,000 ఆర్థిక సహాయం అందించే అంశాలు కూడా ప్రణాళికల్లో ఉన్నాయని తెలిపారు గ్రామాభివృద్ధికి అవసరమైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతులను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుంటామని మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు అందేలా చర్యలు చేపడతామని చెప్పారు. విద్య, యువత సాధి కారతపై దృష్టి సారిస్తూ విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు క్రీడా మైదానాల అభివృద్ధి గ్రామంలో గ్రంథాలయ ఏర్పాటు అంశాలను పరిశీలిస్తామని పేర్కొన్నారు గ్రామస్థాయిలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ప్రభుత్వ వైద్య సేవలు మరింత చేరువ కావడానికి సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తామని మహిళలు వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ ఉంటుందని తెలిపారు రైతుల సమస్యల పరిష్కారానికి పొలాల రహదారులు సాగునీరు విద్యుత్ సమస్యలపై శాఖలతో సమన్వయం చేస్తామని పంచాయితీ పనులు నిధుల వినియోగ వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచుతూ పారదర్శకత పెంచుతామని స్పష్టం చేశారు. గ్రామ పరిశుభ్రత ప్రతి వార్డులో సమస్యల గుర్తింపు పరిష్కారం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా పర్యవేక్షణతో పాటు గ్రామంలో వైకుంఠ రథం ఏర్పాటు చేసి అంతిమ సంస్కారాల సమయంలో సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఎన్నికల కోడ్ ను పూర్తిగా పాటిస్తూ గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలనే ప్రజలతో పంచుకుంటున్నామని, బాధ్యతాయుతమైన పారదర్శక పాలన తన విధానమని సర్పంచ్ అభ్యర్థి శోభ పరమేశ్వర్ పేర్కొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు ఉన్నందున టిఎస్ఎపిపి పరీక్షలను వాయిదా వెయ్యాలి



మిర్యాలగూడ డిసెంబర్ 7:-( వార్త మిర్రర్) తెలంగాణ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (టిఎస్ఎపిపి) పరీక్షను 14 డిసెంబర్ 2025న నిర్వహించేందుకు షెడ్యూల్ చేశారు. ఇదే తేదీ తెలంగాణ గ్రామపంచాయతీ రెండో దశ ఎన్నికలు కూడా జరుగుతున్నాయనీ వాయిదా వేయాలని న్యాయవాది రాయారపు భాస్కర్ నాయుడు కోరారు. ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూ ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల్లో సగం మంది గ్రామీణ ప్రాంతాలకు చెందినవారే. అనేక సార్లు టిజిపిఎల్ఆర్బికు వినతిపత్రం సమర్పించగా, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి పుల్ల కార్తిక్ బెంచ్ వాటిని పరిగణలోకి తీసుకోవాలని టిజిపిఎల్ఆర్బి కు సూచించిందన్నారు. అయితే ఇవన్నీ ఉన్న టిజిపిఎల్ఆర్బి 6 (ఈ రోజు)డిసెంబర్ 2025న, 14 డిసెంబర్ 2025నే పరీక్ష నిర్వహించేందుకు హాల్ టికెట్లను విడుదల చేసిందన్నారు. పరీక్షా కేంద్రాలు అభ్యర్థుల జిల్లా ప్రధాన కార్యాలయాల్లో కూడా లేకుండా, ఎక్కువగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉండటంతో, పరీక్ష అనంతరం గ్రామాలకు వెళ్లి ఓటు వేయడం అభ్యర్థులకు చాలా కష్టసాధ్యంగా మారిందన్నారు. పరీక్ష సమయం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు పేపర్లతో (ఉదయం, మధ్యాహ్నం) కొనసాగుతుందని ఈ కారణంగా అభ్యర్థులు (వాళ్ళంతా న్యాయవాదులే) తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో సమస్యలు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా మహిళా అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యేటప్పుడు కుటుంబ సభ్యులు వారిని హైదరాబాద్ కేంద్రాలకు తీసుకువచ్చే పరిస్థితి ఉందనీ దీని వలన ఆ కుటుంబ సభ్యులూ తమ ఓటు హక్కును కోల్పోతున్నారు. అంతేకాకుండా కొంతమంది న్యాయవాదులే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీదారులుగా ఉన్నారు. ఇది కూడా వారికి తీవ్రమైన ఇబ్బందిని కలిగిస్తోందన్నారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీ ఎన్నికల కారణంగా టీఎస్ సెట్ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ వాయిదా వేసింది, లోక్ అదాలత్ కార్యక్రమాలు కూడా వాయిదా పడ్డ విషయం గమనించాలన్నారు.

# యువ నాయకత్వంతో 7వ వార్డు అభివృద్ధి

# ముజాయితీ పురం పాండురంగం ప్రచార ఘోష



వార్త మిర్రర్, నవాబు పేట్ డిసెంబర్ 07

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 7వ వార్డు నుంచి పోటీ చేస్తున్న యువ నాయకుడు పాండురంగం లింగంపల్లి గ్రామంలో చురుకైన ప్రచారం నిర్వహిస్తున్నారు కొత్త ఆలోచనలు, పారదర్శక పాలనతో వార్డును అభివృద్ధి పథంలో నడిపించగలననే బలమైన ఆత్మవిశ్వాసాన్ని ఆయన ఓటర్ల ముందు ప్రదర్శిస్తున్నారు పాండురంగం ప్రచారంలో భాగంగా ఓటర్లను ఉద్దేశించి చేసిన ప్రధానమైన మంచిమాటలు నాకు అధికారం ఇవ్వండి నేను మీకు అభివృద్ధిని తిరిగి ఇస్తాను కేవలం మాటలు కాదు చేతల్లో మార్పు చూపించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను ప్రభుత్వ నిధుల వినియోగంలో పథకాల అమలులో పూర్తి పారదర్శకత పాటిస్తాను వార్డు అభివృద్ధికి సంబంధించిన ప్రతి ఒక్క అనా పైసా తో లెక్క ప్రజలకు అందుబాటులో ఉంచుతాను ప్రజల భాగస్వామ్యంతోనే ప్రతి నిర్ణయం తీసుకుంటాను అండర్ డ్రైనేజీ , తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం నా మొదటి లక్ష్యం. రోడ్లు వ్యవస్థలను ఆధునీకరిస్తాను ముఖ్యంగా, నా దృష్టి యువత భవిష్యత్తుపై, మహిళా సాధికారతపై ఉంటుంది దయచేసి మార్పును కోరుకోండి, మీ విలువైన ఓటును నాపై నమ్మకంతో వేయండి. మీరు ఇచ్చే ఒక్క అవకాశం మన వార్డు భవిష్యత్తును నిర్ణయిస్తుంది."



# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 7 ఆదివారం భానువాసరే మార్గశిర మాసం శుక్ల పక్షం తదియ పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ.సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం %-% సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది తదనంతరం సూర్య భగవానుని కి భక్తులు ముడుపులు కట్టారు. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, భారతాల రాజ సాగర్, వడ్లగట్ట గోపి -స్వాతి,ఎలిమిల్ల సత్యనారాయణ, నాగేశ్వర్, ప్రవీణ్, గుండ శ్రీనివాస్,రాగిల్ల మురళి-లక్ష్మి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కట్ల చంద్ర శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు, రక్త దాన శిభిరం ఏర్పాటు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : చందానగర్ లో కాంగ్రెస్ పార్టీ యువ నేత కట్ల చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నియోజక వర్గంలోని కార్యకర్తలు, నాయకులు , అభిమానుల మధ్య వేముకుంట గౌతమి నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ మహాశక్తి లలితా పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి వారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ అయాజ్ అహ్మద్ ఖాన్ యువ డైనమిక్ నాయకుడు కట్ల చంద్ర శేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారిని శాలువ తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు నిర్వహించిన రక్త దాన శిభిరంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో లతీఫ్ మొహమ్మద్ ఖాన్, హరికిషన్, అలీ అహ్మద్ ఖాన్, చంద్రమౌళి,మహమ్మద్ హనీఫ్, కామినేని వాసు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వైభవం రేవంతన్న పాటల సీడీ ఆవిష్కరించిన సీఎం

దేవరకొండ డిసెంబర్ 07 వార్త మిర్రర్ :తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సలహా మండలి సభ్యులు, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా పాడిన తెలంగాణ వైభవం రేవంత్ అన్న పాటల సీడిని శనివారం దేవరకొండలో జరిగిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పల్లె నర్సింహా ను అభినందించారు.పల్లె నర్సింహా ముఖ్యమంత్రికి,మంత్రులకు , దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు ధన్యవాదములు తెలిపారు .ఈ సీడి ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఉత్తమ్ కుమార్ రెడ్డి ,దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి,సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,రమావత్ అంజయ్య నాయక్,జిల్లా కార్యవర్గ సభ్యులు తూము బుచ్చిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు ,దేప సుదర్శన్ రెడ్డి,శ్రీరామదాసు కనకాచారి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి

**పదేండ్లలో ప్రగతి పథంలో దేవరకొండ నియోజకవర్గం**

**ముఖ్యమంత్రి మాట్లాడే తీరు ఆక్షేపనీయం**

**సర్పంచ్ ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన ఏకైక సీఎం రేవంత్ రెడ్డి**

**రెండు సంవత్సరాలలో దేవరకొండకు చేసిన అభివృద్ధి శూన్యం**

**ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయలేని చేతగాని సర్కారు మీది**

**విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



దేవరకొండ డిసెంబర్ 07 వార్త మిర్రర్ :కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందింది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ......పదేండ్లలో ప్రగతి పథంలో దేవరకొండ నియోజకవర్గం అని ఆయన గుర్తు చేశారు.ముఖ్యమంత్రి మాట్లాడే తీరు ఆక్షేపనీయం అని ఆయన అన్నారు.సర్పంచ్ ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన తెలిపారు.రెండు సంవత్సరాలలో దేవరకొండకు చేసిన అభివృద్ధి శూన్యం అని ఆయన అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందింది అని ఆయన తెలిపారు.ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో రోడ్ల కోసం 600కోట్లు మంజూరు చేయడం జరిగింది అని ఆయన తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంజూరు అయిన రోడ్లు పూర్తి చేస్తే చాలు అని ఆయన తెలిపారు.రెండేళ్లుగా కేసీఆర్ మీద, బిఆర్ఎస్ పార్టీ మీద పడి ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేముంది రేవంత్ రెడ్డి,విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ, వికృతంగా మాట్లాడటం వల్ల చేయనివి చేసినట్లు అయిపోవు అని ఆయన అన్నారు.అబద్దాలు ప్రచారం చేసినంత మాత్రాన, వాస్తవాలు మరుగున పడిపోవు. కేసీఆర్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలు మరిచిపోరు అని ఆయన తెలిపారు.బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పచ్చి అబద్దం చెబుతున్న రేవంత్ రెడ్డి.. 6,47,479 రేషన్ కార్డులు మంజూరు చేసింది అబద్దమా అని అన్నారు.గతంలో కార్డు మీద నాలుగు కేజీల బియ్యం మాత్రమే ఇస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని ఆరు కేజీలకు పెంచి, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఇచ్చింది అబద్దమా? అని ఆయన అన్నారు.నల్లగొండ ప్రజల మీద కక్ష కట్టింది ఎవరు, ఎస్ ఎల్ బీ సీ ప్రాజెక్టును నెవర్ ఎండింగ్ ప్రాజెక్టుగా డిజైన్ చేసింది ఎవరు? ప్రాజెక్టును పడావు పెట్టింది ఎవరు అని ఆయన అడిగారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 3892 కోట్లు ఖర్చు చేసి, 11.48 కిలోమీటర్ల సొరంగం పనులు పూర్తి చేసింది నిజం కాదా అని ఆయన అన్నారు.అనాలోచి నిర్ణయాల వల్ల, మీ నిర్లక్ష్యం వల్ల, మీ దుందుడుకు చర్యల వల్ల ఇవాళ ఎస్ ఎల్ బీ సీని త్రిశంకు స్వర్గంలో పడేసింది మీరు కాదా?,ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, ఎలాంటి స్టడీ నిర్వహించకుండా 8 మంది అమాయకుల ప్రాణాలను బలి కొన్నది మీరు కాదా? ,రెండేళ్లలో కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వని నువ్వు ఇరిగేషన్ గురించి మాట్లాడితే ప్రజలకు ఇరిటేషన్ కలుగుతుంది అని ఆయన అన్నారు.అక్రమంగా కృష్ణా నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే, అక్రమ ప్రాజెక్టులకు డీపీఆర్ లు తయారు చేస్తుంటే అడ్డుకోలేని రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ మీద పడి ఏడుస్తున్నడు అని ఆయన అన్నారు.కనీసం ఎస్ ఎల్బీసీ సొరంగంలో చిక్కుకున్న శవాలను కూడా ఇప్పటికీ బయటకు తీయలేని దద్దమ్మ ప్రభుత్వం మీది అని ఆయన అన్నారు.రోమ్ తగలబడుతుంటే, ఫిడేల్ వాయించినట్లు.. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే..నువ్వు మాత్రం పాలన గాలికి వదిలి ఫుట్ బాల్ ఆడుతున్నవు ఆటలాడటంపై ఉన్న శ్రద్ధ నీకు ప్రజా సమస్యల మీద, పరిపాలన మీద లేక పోవడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు.నువ్వు రాష్ట్రానికి ముఖ్యమంత్రివా లేక ప్రపంచ ఆటగాడివా అని ఆయన అన్నారు.నీ మోసాన్ని అన్ని వర్గాల ప్రజలు గుర్తించారు. నీ చేతగాని పాలనను అన్ని వర్గాల ప్రజలు అసహ్యించుకుంటున్నరు.నీ స్కాంల పాలనను ప్రతి ఒక్కరూ ఛీ కొడుతున్నరు అని ఆయన తెలిపారు.అందిన కాడికి దోచుకోవడం, అందరు కలిసి పంచుకోవడం ఇదే కదా మీ ప్రభుత్వం చేసింది అని ఆయన అడిగారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయలేని చేతగాని సర్కారు మీది అని ఆయన అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టి వి ఎన్ రెడ్డి , వెల్లుగూరి వల్లపు రెడ్డి, రమావత్ దాస్రు నాయక్ , బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ , మకాం చంద్రమౌళి, తోటకూరి పరమేష్, జనీబాబ,పాత్లవత్ లక్ష్మణ్,బాబా, పొట్ట మధు, జమీర్ బాబా, చాట్ల రాములు, గండూరు లక్ష్మణ్, శ్రీరాములు,తదితరులు ఉన్నారు.

# 18 వ సారి అయ్యప్ప మాల ధరించిన వీరప్ప గురుస్వామి





సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 7...అంగరంగ వైభవంగా జరిగిన 18 వ అయ్యప్ప పడిపూజకు అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గత 18 సంవత్సరాలుగా అయ్యప్ప మాల వేసిన ఎన్ .వీరప్ప గురుస్వామి లాలాపేట్ లో పదునేట్టాంబడి పడిపూజ ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప భజనలు చేస్తూ అయ్యప్ప స్వామి కి అభిషేకము, కలశపూజ కనులవిందు చేసింది. రమేష్ గురుస్వామి ఆలపించిన అయ్యప్ప కన్నె స్వామి పాటకు అయ్యప్ప స్వాములు నాట్య మాడుతూ అయ్యప్ప భజనలు చేస్తూ తన్మయత్తం పొందారు. గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, అయ్యప్ప లకు చేసిన పూల అలంకరణ ఎంతో ఆకట్టుకుంది.రమేష్ గురు స్వామి బృందం స్వాములుకుటుంబ సభ్యులు ఎన్. రేణుక , ఎన్.వి యోగేశ్వరి, ఎన్ వి లలిత్ కుమార్ అయ్యప్ప స్వామి, ఎన్ వి తరుణ్ స్వామి అయ్యప్ప స్వామిపదునేట్టాంబడి గురు స్వాములు వెంకటేష్, శ్రీనివాస్, సిరి బాబు, దత్తు, మదన్ చారి, వెంకట్ రెడ్డి, సురేష్ పాత్రు, దుర్గాప్రసాద్, ప్రశాంత్, సుమన్గురుస్వాములుజిఎల్ ఎల్ బి శ్రీనివాస్, కే మల్లికార్జున్, రైల్వేశ్రీనివాస్,బాబా అశోక్, స్వరాజ్, మామా శ్రీను,సింగం రవి, మహేష్, సాయి యాదవ్, జగన్ రెడ్డి, గోవర్ధన్, విజయ్ సింగం, ధనరాజ్ సన్నిహితులు కిషోర్ యాదవ్ తో పాటు పలువురు అయ్యప్ప స్వాములు కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# గోపినగర్ జన చైతన్య ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 69 వ వర్ధంతి కార్యక్రమం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :


శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపినగర్ లో గోపినగర్ జన చైతన్య ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు బజార్ఘట్ రమేష్ ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంను అంబేద్కర్ భవన్ లో ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించకుంటే రిజర్వేషన్లు, ఇతర ప్రయోజనాలు బడుగు, బలహీన వర్గాలకు అందేవి కావని గుర్తుచేశారు. రిజర్వేషన్లు కల్పించటంతో చాలా మంది విద్యా, రాజకీయాలు, వైద్యరంగంలో రాణిస్తున్నారన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. అంబేద్కర్ భవన్ నూతన కమిటి కీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసారు. భవనంను అన్ని వర్గాల ప్రజల అధికార సమావేశాలకు, అభివృద్ధికి అనుగుణంగా కొనసాగించాలని సూచించారు. అసోసియేషన్ వారి అభ్యర్ధన మేరకు కార్పొరేటర్ తన సొంత ఖర్చులతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడుతానని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలుపమని వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంబేద్కర్ భవన్ గోపినగర్ బీసీ హాస్టల్ విద్యార్థులకు తన సొంత ఖర్చులతో స్పోర్ట్స్ కిట్స్ ను బహుమానంగా ప్రకటించారు. అంబేద్కర్ భవన్ నూతన కమిటి కీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డిప్యూటీ లేబర్ కమీషనర్ కోలా ప్రసాద్ , హైకోర్టు అడ్వకేట్ రాజేశ్వర్ రావు, బీసీ హాస్టల్ వార్డెన్ సమీర్, మాలాద్రి లు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన పుట్టుక నుండి మరణం వరకూ సమాజం లో ఉన్న అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసమే పనిచేశారు అంటూ స్ఫూర్తివంతమైన ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన చైతన్య ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ , జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, అడ్వైసర్ డాక్టర్. ముసలయ్య, వైస్ ప్రెసిడెంట్ రంగుల ప్రవీణ్, ట్రెజరర్ సందీప్ , వైస్ ప్రెసిడెంట్ పీ. ఆనంద్, జాయింట్ సెక్రెటరీ, పీ. ప్రవీణ్, వైస్ ప్రెసిడెంట్ సాయినాథ్, సలహాదారులు వెంకటేష్ , నర్సింహా, తుకారాం, దస్తగిర్, ఎజాస్, యేసు, రాములు, దేవ ప్రసాద్, గండయ్య, ఎర్రోళ్ల నర్సింహా, ఎర్రోళ్ల ఆనంద్ , తలారి నర్సింలు , అరుణ్ రాజ్ కొండేటి ,జనచైతన్య అసోసియేషన్ మహిళా సభ్యురాళ్ళు , స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.




# లాలాపేట్ లో డివైడర్ ఢీకొని ఇద్దరు యువకులు మృతి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 7 స్నేహితులతో కలిసి సరదాగా క్రికెట్ ఆడుకునేందుకు కారులో బయలుదేరిన నలుగురు యువకులు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈవిషాదకర సంఘటన లో ఒక్కరు అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకుడు గాంధీ హాస్పిటల్లో చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. మరో ఇద్దరు తీవ్ర గాయాలకు గురయ్యారు. లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఈ సంఘటన ఎస్సై. యుగేందర్ కథనం ప్రకారం. మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన వెంకట్ రెడ్డి కుమారుడు అశ్రిత్ రెడ్డి (22), చెంగిచెర్ల కు చెందిన సురేష్ కుమారుడు బాలాజీ మణికంఠ శివ సాయి పటేల్ (22), శ్రీకాంత్, రాహుల్ స్నేహితులు.



వీరు నలుగురు కలిసి కారులో మల్కాజ్ గిరి నుంచి ఉప్పల్ వైపు క్రికెట్ ఆడేందుకు క్రికెట్ కిట్లతో కలిసి సుమారు తెల్లవారు జామున ఐదున్నర ప్రాంతంలో వెళుతున్నారు. ఈ క్రమంలో లాలాపేట్ మౌలాలి ఫ్లై ఓవర్ వద్దకు చేరుకోగానే పొగ మంచు కారణంగా కారు నడుపుతున్న యువకుడికి ఏమి చనిపించలేదు. దీంతో వేగంగా ఉన్న కారుతో డివైడర్ ను వేగంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కాగా తీవ్ర గాయాలకు గురైన అశ్రిత్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా, శివ సాయి పటేల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దురదృష్టవశాత్తు మృతి చెందాడు. వెనుక వైపు కూర్చున్న శ్రీకాంత్,ఆదేశ్ రాహుల్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో స్థానికులతో విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతి చెందిన ఆశ్రిత్ రెడ్డి ని గాంధీ ఆసుపత్రి మార్చురికి తరలించగా చికిత్స పొందుతూ మరో గాయాలకు గురైన శ్రీకాంత్, రాహుల్ ను ఇతర హాస్పిటల్ ను తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా చేతికి వచ్చిన పిల్లలు అకస్మాత్తుగా మరణించడంతో ఇరు కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.




# ధర్నాచౌక్ వద్ద బోయ మహాధర్నా కి బయలుదేరిన మియాపూర్ బిజెపి శ్రేణులు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల ప్రజా వంచక పాలనపై నిరసనగా ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే బోయ మహా ధర్నా కార్యక్రమానికి మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలి వెళ్లిన బిజెపి పార్టీ శ్రేణులు. మియాపూర్ ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ నండి బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ జిల్లా సెక్రెటరీ మాణిక్యరావు జిల్లా ఎస్సీ మోర్చా విజయేందర్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేంద్రరావు ఆకుల మహేష్, గుండె గణేష్ ముదిరాజ్, శివారెడ్డి కుమారస్వామి, పారానంది నాగులు, పట్టాభిరామ్, రామకృష్ణారెడ్డి, రెడ్డమ్మ ప్రభాకర్, డి నాగేశ్వరరావు డి ప్రసాద్, చోటురామ్ అనిల్, మహేష్ యాదవ్ వెంకట్ , మియా పూర్ డివిజన్ ఉపాధ్యక్షులు అంజయ్య, కొంచెం శివరాజ్, మన్నె సురేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శిలు జాజి రావు శీను , కోడెల ప్రసాద్, బీజేవైఎం అధ్యక్షులు ఆకుల మన్యం ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి బసవ శివ, మైనార్టీ అధ్యక్షుడు రూరా సింగ్ మహిళా అధ్యక్షురాలు మాధురి, డివిజన్ నాయకులు ముఖేష్ గౌడ్, డేవిడ్, ఏసుబాబు , అప్పారావు ప్రసన్న, జాజీరావు రాము, హరి, అభి, సోను రాహుల్, వినోద్, బబ్బులు, పవన్, సునీల్ ,రోహిత్ దుర్గ, వెంకట్, చందు, శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు సీనియర్ కార్యకర్తలు మొదలగున వారు పాల్గొనడం జరిగింది.

## పూర్లకుంట కాషాగూడెం ను అన్ని విధాలుగాఅభివృద్ధి చేస్తా.

## జనగాం గ్రామ సర్పంచ్ అభ్యర్థి అమనగంటి తిరుమలేశ.




సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 07 ( వార్త మిర్రర్) నారాయణ పురం మండలంలోని పూర్లకుంట, కాషాగూడెం ప్రజలు ఇంకా అభివృద్ధి కి నోచుకోలేదు ఇక్కడ ప్రజల బాధలు కష్టాలు చెప్పుకోవడానికి దయానియా స్థితిలో ఉన్నాయ్ అని.' వారికి మంచినీరు సీసీ రోడ్లు వీధి దీపాలు లేక ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు అదేవిధంగా కాషాగూడెంలో 30నుండి 40 కుటుంబాలు అక్కడ చాలా సంవత్సరాలు గా జీవనం సాగిస్తున్నారు కానీ వారికి ఇళ్ళకి పట్టాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు కచ్చితంగా వారి సమస్యను ఎమ్మార్వో మరియు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఆతితోందర్లోనే వారికి పట్టాలు వొచ్చేవిధంగా నేను వారికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది అదేవిధంగా పూర్లకుంట గూడెం లో ప్రధానమైన సమస్య గూడెంలో ఎక్కువగా వృద్దులు ఉన్నందున వారు రేషన్ బియ్యం జనగాం వొచ్చి తీసుకోవాలి అంటే వారు రాలేని పరిస్థి ఉంది కావున ప్రతినెలా గూడెంలో ఉన్నా వృద్ధులని గుర్తుంచి నేరుగా వారింటికే రేషన్ బియ్యం ఇచ్చేలా నేను వారికి హామీ ఇవ్వడం జరిగింది ఇలాంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా అని అమనగంటి తిరుమలేశ ప్రజలతో మాట్లాడటం జరిగింది ఇ ప్రచారంలో తండ ఫణి, శివ,మహేష్ ,వెంకటేష్, యువకులు గూడెం ప్రజలు పాల్గొనడం జరిగింది.



# పంతంగి సర్పంచ్ అభ్యర్థి బోయ ఇందిరా సంజీవ గెలుపుకై వినూత్న ప్రచారం

**హొటల్లో పూరీలు, హెయిర్ సెలూన్ లో కటింగులు చేస్తూ ప్రచారం**

**నిర్వహించిన డాక్టర్ నాటి మల్లేష్ గౌడ్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్న బోయ ఇందిరా సంజీవ గెలుపుకై చౌటుప్పల్ మండల భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ నాటి మల్లేష్ గౌడ్ వినూత్న ప్రచారం నిర్వహించారు. పంతంగి గ్రామం అభివృద్ధి చెందాలంటే బోయ ఇందిరా సంజీవ కు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రధాన చౌరస్తా లో హొటల్లో పూరీలు చేస్తూ, హెయిర్ సెలూన్ షాపుల్లో వినూత్న ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు డాక్టర్ నాటి మల్లేష్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందడం కేంద్ర ప్రభుత్వం పథకాలే అని అన్నారు, బిజెపి అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించుకొని మన గ్రామా అభివృద్ధికి బాటలు వేయాలని తెలిపారు

# ఉదయాన్నే వేడినీటిలో దీన్ని కలిపి తాగితే శరీరంలో అద్భుత మార్పులు

నెయ్యి, వేడి నీరు, పసుపు, నల్ల మిరియాలు కలిపిన ఈ డ్రింక్ ఖాళీ కడుపుతో తీసుకుంటే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచ డంతో పాటు మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పసుపులోని కర్కుమిన్, మిరియాల పైపెరిన్ రోగనిరోధక శక్తిని పెంచి, కీళ్ల నొప్పులను నివారిస్తుంది. ఉదయాన్నే వేడినీటిలో దీన్ని కలిపి తాగితే శరీరంలో అద్భుత మార్పులు.. లైట్ తీసుకుంటే.. సాధారణంగా నెయ్యి, వేడి నీటిని కలిపి ఖాళీ కడుపుతో తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని అంటారు. అయితే ఈ మిశ్రమానికి చిటికెడు పసుపు, నల్ల మిరియాల పొడిని కలిపి తీసుకుంటే శరీరంలో ఊహించని మార్పులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ అద్భుతమైన పానీయం రోగనిరోధక వ్యవస్థ, జీర్ణవ్యవస్థకు ఎలా మద్దతు ఇస్తుందో డైటీషియన్ డాక్టర్ అర్చన బాత్రా వివరిస్తున్నారు. మలబద్ధకం నుండి రోగనిరోధక శక్తి వరకుజీర్ణవ్యవస్థకు ..నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. గోరువెచ్చని నీటితో నెయ్యి కలిసిన ప్పుడు, ఇది జీర్ణవ్యవస్థకు కందెనలా పనిచేస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గించడంలో, ప్రేగుల ద్వారా ఆహార కదలికను మెరుగుపరచడంలో అద్భుతంగా సహాయపడుతుంది. అంతేకాకుండా శరీరం డిటాక్సిఫికేషన్ ప్రక్రియకు మద్దతు ఇస్తుంది. కొవ్వులో కరిగే విషాన్ని శరీరం నుండి బయటకు తీసుకెళ్లడంలో సహాయపడుతుంది.ఇమ్యూనిటీపసుపులో లభించే కర్కుమిన్ అనే సమ్మేళనం శక్తివంతమైన శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. కర్కుమిన్ శరీరం ద్వారా సులభంగా గ్రహించబడదు. అందుకే నల్ల మిరియాలలో ఉండే పైపెరిన్ అనే క్రియాశీల సమ్మేళనం, కర్కుమిన్ శోషణను అసాధారణంగా పెంచడంలో సహాయపడుతుంది. నెయ్యి వంటి ఆరోగ్యకరమైన కొవ్వులతో కలిపి తీసుకుంటే ఇది శరీరంలో మంటతో పాటు కీళ్ల నొప్పులను నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తరచుగా జలుబు లేదా గొంతు నొప్పితో బాధపడేవారు ఈ పానీయాన్ని తీసుకోవడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది.ఎవరు తాగొద్దు ఈ డ్రింక్ సాధారణంగా ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ కొందరికి ఇది మంచిది కాకపోవచ్చు. పిత్తాశయ సమస్యలు, అధిక ఆమ్లత్వం, అధిక జిడ్డుగల చర్మం ఉన్నవారు ఈ పానీయాన్ని తీసుకునే ముందు తప్పనిసరిగా నిపుణుల సలహా తీసుకోవాలి. జీవక్రియలు నెమ్మదిగా ఉన్నవారు, నెయ్యిని ఎక్కువగా తీసుకుంటే జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొత్త అలవాటును ప్రారంభించే ముందు ఎల్లప్పుడూ వైద్య నిపుణులు లేదా డైటీషియన్ సలహా తీసుకోవడం మంచిది.



ఉదయాన్నే వేడినీటిలో దీన్ని కలిపి తాగితే శరీరంలో అద్భుత మార్పులు.. లైట్ తీసుకుంటే.. నెయ్యి, వేడి నీరు, పసుపు, నల్ల మిరియాలు కలిపిన ఈ డ్రింక్ ఖాళీ కడుపుతో తీసుకుంటే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరచడం తో పాటు మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పసుపులోని కర్కుమిన్, మిరియాల పైపెరిన్ రోగనిరోధక శక్తిని పెంచి, కీళ్ల నొప్పులను నివారిస్తుంది. సాధారణంగా నెయ్యి, వేడి నీటిని కలిపి ఖాళీ కడుపుతో తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని అంటారు. అయితే ఈ మిశ్రమానికి చిటికెడు పసుపు, నల్ల మిరియాల పొడిని కలిపి తీసుకుంటే శరీరంలో ఊహించని మార్పులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ అద్భుతమైన పానీయం రోగనిరోధక వ్యవస్థ, జీర్ణవ్య వస్థకు ఎలా మద్దతు ఇస్తుందో డైటీషియన్ డాక్టర్ అర్చన బాత్రా వివరిస్తున్నారు. మలబద్ధకం నుండి రోగనిరోధక శక్తి వరకుజీర్ణవ్యవస్థకు.

.నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. గోరువెచ్చని నీటితో నెయ్యి కలిసినప్పుడు, ఇది జీర్ణవ్యవస్థకు కందెనలా పనిచేస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గించడంలో, ప్రేగుల ద్వారా ఆహార కదలికను మెరుగుపరచడంలో అద్భుతంగా సహాయపడుతుంది. అంతేకాకుండా శరీరం డిటాక్సిఫికేషన్ ప్రక్రియకు మద్దతు ఇస్తుంది. కొవ్వులో కరిగే విషాన్ని శరీరం నుండి బయటకు తీసుకెళ్లడంలో సహాయపడుతుంది. ఇమ్యూనిటీ పసుపులో లభించే కర్కుమిన్ అనే సమ్మేళనం శక్తివంతమైన శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. కర్కుమిన్ శరీరం ద్వారా సులభంగా గ్రహించబడదు. అందుకే నల్ల మిరియాలలో ఉండే పైపెరిన్ అనే క్రియాశీల సమ్మేళనం, కర్కుమిన్ శోషణను అసాధారణంగా పెంచడంలో సహాయ పడుతుంది.

నెయ్యి వంటి ఆరోగ్యకరమైన కొవ్వులతో కలిపి తీసుకుంటే ఇది శరీరంలో మంటతో పాటు కీళ్ల నొప్పులను నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తరచుగా జలుబు లేదా గొంతు నొప్పితో బాధపడేవారు ఈ పానీయాన్ని తీసుకోవడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది.ఎవరు తాగొద్దుఈ డ్రింక్ సాధారణంగా ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ కొందరికి ఇది మంచిది కాకపోవచ్చు. పిత్తాశయ సమస్యలు,

అధిక ఆమ్లత్వం, అధిక జిడ్డుగల చర్మం ఉన్నవారు ఈ పానీయాన్ని తీసుకునే ముందు తప్పనిసరిగా నిపుణుల సలహా తీసుకోవాలి. జీవక్రియలు నెమ్మదిగా ఉన్నవారు, నెయ్యిని ఎక్కువగా తీసుకుంటే జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొత్త అలవాటును ప్రారంభించే ముందు ఎల్లప్పుడూ వైద్య నిపుణులు లేదా డైటీషియన్ సలహా తీసుకోవడం మంచిది.




# ఏఐతో ఆటిజం అంతం!

మా బిడ్డ ఎందుకు అందరి పిల్లల్లాలేడు? ఎందుకిలా ప్రవర్తిస్తున్నాడు? మామూలుగా ఎప్పుడు మారతాడు?.. ఇలాంటి ప్రశ్నలతో ఏళ్ల తరబడి ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు ఎందరో! ఆటిజం బారినపడి.. బంగారు భవిష్యత్తును కోల్పోతున్న చిన్నారులు ఎందరో! అందుకే, ఆటిజాన్ని అంతం చేయాలని పినాకిల్ బ్లూమ్స్ నెట్‌వర్క్ జీపీటీ-ఓఎస్ (గ్లోబల్ పీడియాట్రిక్ థెరపీ ఆపరేటింగ్ సిస్టమ్) అనే సరికొత్త ఏఐ సాంకేతికతను అందుబాటులోకి తెచ్చింది. ప్రపంచంలోనే మొట్టమొదటి 'చైల్డ్ డెవలప్‌మెంట్ ఆపరేటింగ్ సిస్టమ్'గా పేరొందిన ఈ ఏఐ టూల్ ఎలా ఉపయోగపడుతుందో తెలియాలంటే.. మీకు ఓ చిన్నారి కథ తెలియాలి!! హైదరాబాద్‌కు చెందిన ఆరేళ్ల ఆరవ్ (పేరు మార్చాం)కు అన్నీ అమ్మే! కానీ, 'అమ్మా!!' అని పిలవడు. అమ్మ కళ్లలోకి సూటిగా చూడలేడు. ఎన్నో అసెస్‌మెంట్లు.. థెరపీలు. అవన్నీదాటి ఆ అమ్మ అన్వేషణ పినాకిల్ గూటికి చేర్చింది. ఇక్కడ ఒక్క అసెస్మెంట్ తర్వాత ఆమెలో ఉన్న అయోమయం పోయింది. బిడ్డ ఎదుగుదలపై నమ్మకం పెరిగింది. రోజువారీ థెరపీలకు తోడుగా థెరప్యూటిక్ ఏఐ అండ దొరికింది. అప్పుడే ఆరవ్ జీవితంలోకి రంగులు తెచ్చే జీపీటీ-ఓఎస్ ముందుకొచ్చింది. ఆ బిడ్డ ప్రతి ఉదయం థెరపీ గదిలోకి అడుగుపెట్టగానే.. తన మానసిక స్థితిని రంగులు అర్థం చేసుకుంటాయి. ప్రశాంతంగా ఉన్నప్పుడు ఆ గది లేత పసుపు రంగులో, ఏకాగ్రత పెరిగినప్పుడు నీలం రంగులోకి మారుతుంది. అతని మనసులో ఏమాత్రం అలజడి రేగినా.. ఆ గది ఎరుపెక్కుతుంది. అలాంటి రెడ్ అలెర్ట్‌ని ఆ బిడ్డ జీవితంలోకి రాకుండా 'పీపీటీ-ఓఎస్' కెమెరా కంటితో నిత్యం పర్యవేక్షిస్తుంటుంది. ఆరవ్ శరీర కదలికలు, గొంతు, కళ్ల కదలికలను రికార్డ్ చేస్తుంది. ఆ డేటా ఆధారంగా, కేవలం కొన్ని క్షణాల్లోనే ఆరవ్ 'రెడీనెస్ ఇండెక్స్'ను అప్‌డేట్ చేస్తుంది. ఆ ఇండెక్సే.. అతని ప్రొగ్రసివ్ గ్రోత్ రేట్. ఆ నంబర్.. ఆరవ్ తదుపరి అభివృద్ధి దశకు ఎంత దగ్గరగా ఉన్నాడో చూపిస్తుంది. ఆ తల్లికి ఈ నంబర్ కొత్త ఆశను, కొలవగలిగే భరోసాను ఇచ్చింది. యస్.. ఆరవ్ ఇక అందరి పిల్లల్లా స్కూల్ కి వెళ్తాడని.. జీవితం గురించిన కలలు కంటాడని ఆ తల్లి మురిసిపోతున్నది. ఎందుకంటే.. ప్రతి సాయంత్రం తన బిడ్డ ఎబిలిటీ స్కోర్ పెరుగుతున్నట్లు ఆరవ్ తల్లి డాష్‌బోర్డ్‌లో చూస్తున్నది.

# శీతాకాలంలో డి-విటమిన్ లెవెల్స్ పెంచే 3 ఫుడ్ సీక్రెట్స్! ఎండతో పనేలేదు


ఆరోగ్యానికి అత్యంత అవసరమైన పోషకాల్లో విటమిన్-డి కీలక పాత్ర పోషిస్తుంది. ఇది కేవలం ఎముకల బలానికే కాకుండా, కాల్షియం, ఫాస్ఫరస్‌లను శరీరం గ్రహించేలా చేసి, రోగనిరోధక వ్యవస్థను శక్తివంతం చేస్తుంది. విటమిన్-డి మన మానసిక స్థితిని, శక్తి స్థాయిలను కూడా ప్రభావితం చేస్తుంది. అయితే, చలికాలంలో సూర్యరశ్మి తక్కువగా దొరుకుతున్నందున, కేవలం ఎండపైనే ఆధారపడకుండా, విటమిన్-డి స్థాయిలను పెంచుకునేందుకు ఆహార మార్గాలు తప్పనిసరి. విటమిన్-డి లోపం చాలా నెమ్మదిగా మొదలవుతుంది. అందుకే అలసట, బలహీనమైన ఎముకలు వంటి లక్షణాలు త్వరగా కనిపించవు. వృద్ధులు, రాత్రి షిఫ్టుల్లో పనిచేసేవారు, ఎక్కువగా ఇళ్లలోనే గడిపేవారు, నలుపు రంగు చర్మం ఉన్నవారు, పూర్తిగా శాకాహారం తీసుకునేవారు ఈ లోపానికి గురయ్యే ప్రమాదం ఉంది. ఈ లోపం రాకుండా చూసుకోవాలంటే, నిత్యం కొన్ని ఆహార మార్పులు చేసుకోవడం ఉత్తమం.కొవ్వు చేపలు, పుట్టగొడుగులే కీలకంసూర్యరశ్మి సరిగా లేనప్పుడు ఆహారమే ప్రధాన ఆధారం. సాల్మన్, ట్యూనా, మాకరెల్ వంటి కొవ్వు అధికంగా ఉన్న చేపల్లో విటమిన్-డి పుష్కలంగా లభిస్తుంది. ఈ చేపలను వారానికి కనీసం ఒకటి రెండు సార్లు తీసుకుంటే, శరీరానికి కావాల్సిన విటమిన్-డి మోతాదు సులువుగా అందుతుంది. అంతేకాదు, వీటిలో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు, గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శాకాహారులకు అత్యుత్తమ మార్గం పుట్టగొడుగులు (మష్రూమ్స్). కొన్ని రకాల పుట్టగొడుగులు కిరణాలకు గురైనప్పుడు విటమిన్-డి2ను ఉత్పత్తి చేస్తాయి. అలాగే, గుడ్డు పచ్చసొనలోనూ కొంతమేర విటమిన్-డి నిల్వ ఉంటుంది. రోజువారీ ఆహారంలో వీటిని చేర్చుకోవడం ద్వారా లోపాన్ని అధిగమించవచ్చు. ఫోర్టిఫైడ్ ఆహారాలు, పరీక్షలుసహజంగా



విటమిన్-డి నిల్వ లేని కొన్ని ఉత్పత్తులకు అదనంగా దీన్ని జోడించి అమ్ముతారు. వీటినే 'ఫోర్టిఫైడ్ ఆహారాలు' అంటారు. విటమిన్-డి కలిపిన ఆవు పాలు, మొక్కల ఆధారిత పాలు, పెరుగు, సిరియల్స్, నారింజ రసం వంటివి అందుబాటులో ఉన్నాయి. వీటిని కొనేముందు, లేబుల్‌పై విటమిన్-డి చేర్చబడినట్లు నిర్ధారించుకోవాలి.

# ఈ బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి లివర్ వ్యాధుల ప్రమాదం..

కొత్త అధ్యయనం ప్రకారం..మన బ్లడ్ గ్రూప్ కాలేయ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి ఆటో ఇమ్యూన్ కాలేయ వ్యాధులైన ప్రైమరీ బిలియరీ కోలాంగైటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువ. %దీ% బ్లడ్ గ్రూప్ వారికి ఈ ప్రమాదం తక్కువ. సరైన జీవనశైలి మార్పులు, ముందస్తు నిర్ధారణ కాలేయ ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఈ లక్షణాలు ఉంటే వెంటనే అలర్ట్ అవ్వండి..సాధారణంగా మనం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే మన బ్లడ్ గ్రూప్ ఏంటనేది తెలుసుకోవాలనుకుంటాం. కానీ ప్రముఖ జర్నల్ ఫ్రాంటియర్స్‌లో ప్రచురించిన ఒక కొత్త అధ్యయనం ప్రకారం.. మన బ్లడ్ గ్రూప్ మన ఆరోగ్యం గురించి చాలా విషయాలను చెప్పగలదు. ముఖ్యంగా కొన్ని రక్త వర్గాలు ఉన్నవారికి ఆటో ఇమ్యూన్ కాలేయ వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ఈ అధ్యయనం వెల్లడించింది బ్లడ్ గ్రూప్‌కు ఎక్కువ ప్రమాదంఈ అధ్యయనం ప్రకారం..%ూ% బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి ఆటో ఇమ్యూన్ కాలేయ వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఆటో ఇమ్యూన్ వ్యాధులు వచ్చినప్పుడు, మన రోగనిరోధక వ్యవస్థ పొరపాటున మన కాలేయంపై దాడి చేసి, దాన్ని దెబ్బతీస్తుంది. పరిశోధకులు సుమారు 1,200 మందిని పరీక్షించగా.. వీరిలో 114 మందికి ఆటో ఇమ్యూన్ కాలేయ వ్యాధి ఉంది. కాలేయ సమస్యలు ఉన్నవారిలో రక్త వర్గం ఎక్కువగా ఉండగా ఆ తర్వాత మరియు గ్రూపులు ఉన్నాయి. బ్లడ్ గ్రూప్‌కు తక్కువ రిస్క్‌దీనికి విరుద్ధంగా బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి కాలేయ వ్యాధుల ప్రమాదం చాలా తక్కువగా ఉంది. వారు ప్రైమరీ బిలియరీ కోలాంగైటిస్ అనే దీర్ఘకాలిక కాలేయ వ్యాధి బారిన పడే అవకాశం



తక్కువగా ఉందని పరిశోధకులు తెలిపారు. ఈ వ్యాధిలో పిత్త వాహికలు దెబ్బతింటాయి. పిత్తం కాలేయంలో పేరుకుపోతుంది. ఇది చివరికి సిరోసిస్, కాలేయ వైఫల్యానికి దారితీయవచ్చు.



# చలికాలంలో గుండెపోటు ప్రమాదం ఎందుకు పెరుగుతుంది? అసలు కారణాలు ఇవే!

చలికాలంలో శరీరం ఇప్పటికే వెచ్చగా ఉండటానికి జీవక్రియను పెంచడానికి ప్రయత్నిస్తుంది. మనం మార్నింగ్ వాక్ చేయవలసి వస్తే ఉదయం చలి నుండి మనల్ని మనం రక్షించుకోవాలి. మన తల, చెవులు, చేతులు, కాలి వేళ్లను కప్పుకోవాలి. మీ ఛాతీ.. గుండెపోటు వచ్చిందంటే చాలు ఎంతో జాగ్రత్తగా ఉండాలి. కొన్ని సార్లు ఒక్కసారి వచ్చిన గుండెపోటుతోనే మరణాలు సంభవిస్తుంటాయి. ఒకసారి వచ్చి వెళ్లిందంటే జాగ్రత్తగా ఉండటం మంచిదని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. ఈ మధ్య కాలంలో గుండెపోటు వచ్చేవారి సంఖ్య పెరిగిపోతోంది. ఉన్నట్టుండి గుండె పోటు వచ్చి కుప్పకూలిపోతున్నారు. ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. గుండెపోటు రాగానే నిమిషాల్లో ఆస్పత్రికి చేరిస్తే గోల్డెన్ అవర్స్‌గా భావిస్తారు. ఇక చలికాలంలో గుండె సమస్యలు పెరుగుతాయి. గుండె సంబంధిత వ్యాధులున్నవారు చలికాలంలో అప్రమత్తంగా ఉండాలంటున్నారు. ఉదయాన్నే చలి మీ గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ప్రత్యేకించి ఎవరైనా వార్మప్ లేకుండా వ్యాయామం చేస్తే లేదా సరిగ్గా దుస్తులు ధరించకపోతే ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది. ఎపినెఫ్రిన్, నోర్‌పైన్‌ఫ్రైన్, కార్టిసాల్ వంటి కొన్ని హార్మోన్ల స్రావం పెరగడం వల్ల చాలా వరకు గుండెపోటులు ఉదయం 4 నుండి 10 గంటల మధ్య వస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇవి ఆక్సిజన్ డిమాండ్, రక్తపోటు పెరుగుదలను ప్రేరేపిస్తాయి. ఇది కాకుండా ఎండోథెలియల్‌ప్రొజెనిటర్ కణాల స్థాయి తగ్గడం కూడా గుండెపోటు అవకాశాలను పెంచుతుంది.ంచిదని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. ఈ మధ్య కాలంలో గుండెపోటు వచ్చేవారి సంఖ్య పెరిగిపోతోంది. ఉన్నట్టుండి గుండె పోటు వచ్చి కుప్పకూలిపోతున్నారు. ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. గుండెపోటు రాగానే నిమిషాల్లో ఆస్పత్రికి చేరిస్తే గోల్డెన్ అవర్స్‌గా భావిస్తారు. ఇక చలికాలంలో గుండె సమస్యలు పెరుగుతాయి. గుండె సంబంధిత వ్యాధులున్నవారు చలికాలంలో అప్రమత్తంగా ఉండాలంటున్నారు. ఉదయాన్నే చలి మీ గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ప్రత్యేకించి ఎవరైనా వార్మప్ లేకుండా వ్యాయామం చేస్తే లేదా సరిగ్గా దుస్తులు ధరించకపోతే ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది. ఎపినెఫ్రిన్, నోర్‌పైన్‌ఫ్రైన్, కార్టిసాల్ వంటి కొన్ని హార్మోన్ల స్రావం పెరగడం వల్ల చాలా వరకు గుండెపోటులు ఉదయం 4 నుండి 10 గంటల మధ్య వస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇవి ఆక్సిజన్ డిమాండ్, రక్తపోటు పెరుగుదలను ప్రేరేపిస్తాయి. ఇది కాకుండా ఎండోథెలియల్‌ప్రొజెనిటర్ కణాల స్థాయి తగ్గడం కూడా గుండెపోటు అవకాశాలను పెంచుతుంది.ంచిదని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. ఈ మధ్య కాలంలో గుండెపోటు వచ్చేవారి సంఖ్య పెరిగిపోతోంది. ఉన్నట్టుండి గుండె పోటు వచ్చి కుప్పకూలిపోతున్నారు.